క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల ఎన్నికల ప్రచారం

గంగవరం: మండలంలో ఆదివారం సాయంత్రం 3గంటల నుంచి రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని అడ్డతీగల సొసైటీ అధ్యక్షుడు తోట రాజేశ్వరరావు అన్నారు. మండలంలోని కురమగొంది, జడేరు , ఏటిపల్లి , చిడిపాలెం, కుసుమరాయి ఆమదాలబంధ, రాజుంపాలెం, పాత గంగవరం , కొత్త గంగవరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని పేర్కొన్నారు.

అడ్డతీగల: అడ్డతీగల మండలంలోని ఏడు గ్రామాల్లో ఆదివారం ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థినులు నాగులపల్లి ధనలక్ష్మి,గుమ్మా తనూజా రాణిలకు మద్దతుగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంతబాబు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్టు అడ్డతీగల సొసైటీ అధ్యక్షుడు తోట రాజేశ్వరరావు తెలిపారు. మండలంలోని దుశ్చర్తి, డి.రామవరం, అనుకులపాలెం, దబ్బపాలెం-3, వీరవరం, రాయపల్లి, తుంగమడుగుల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారన్నారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు హారుకావాలన్నారు.

ఉన్నత చదువులు అభ్యసించాలి



మాట్లాడుతున్న సీఐ వెంకటరమణ

కొయ్యూరు: మండంలోని నడింపాలెంలో సీఐ వెంకటరమణ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులతో మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. గంజాయి లేదా ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. యువత ఉన్నత చదువులు అభ్యసించి, బాగా స్థిరపడాలని ఆకాంక్షించారు. సారా నిర్మూలనకు గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు.

సత్యనారాయణ సేవలు మరువలేనివి



సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

చింతపల్లిరూరల్: వైఎస్సార్‌సీపీకి చెందిన చింతపల్లి ఎంపీటీసీ-2 జయలక్ష్మి భర్త చిందాడ సత్యనారాయణ సంస్మరణ సభను శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీకి సత్యనారాయణ చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ తమర్బ నర్సింగరావు, ఎంపీపీ అనూషదేవి, సర్పంచ్‌లు దురియా పుష్పలత, లోతా పండయ్య, మండల పార్టీ అధ్యక్షుడు మోరి రవి, కో-ఆప్షన్ సభ్యులు నాజర్‌వలీ, ఎంపీటీసీలు ధారలక్ష్మి, మోహన్‌రావు పాల్గొన్నారు.

చురుగ్గా ఆలయ నిర్మాణ పనులు



పూజలు చేస్తున్న భక్తులు

పాడేరురూరల్(హుకుంపేట): పట్టణంలోని ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో రాజరాజేశ్వరి ఆలయ నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి.అమ్మవారి ఆలయం గర్భగుడికి ప్రవేశ ద్వారానికి గాను గుమ్మం ప్రతిష్ఠ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగా ఆలయ అర్చకుడు రామం, ఆలయ ధర్మకర్త కొట్టగుళ్లి సింహాచలం నాయుడు, రమాదేవి దంపతులతో పాటు భక్తులు రాజరాజేశ్వరికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆలయ ద్వారాన్ని ప్రతిష్ఠించారు.

వైద్యుడి మృతికి సంతాపం



రామలింగేశ్వరరావు (ఫైల్)

రాజవొమ్మంగి: రాజవొమ్మంగికి చెందిన ప్రైవేట్ వైద్యుడు జాగు రామలింగేశ్వరరావు (70) గుండెపోటుతో శనివారం మృతి చెందారు. సుమారు ఐదు దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలకు ఆయన వైద్య సేవలందించారని, మంచి వ్యక్తిగా పేరొందినట్టు పలువురు చెప్పారు. ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ యూనియన్ అధ్యక్షునిగా కూడా ఆయన పని చేశారు. ఆయన మృతికి పలువురు సంతాపం తెలిపారు.



ప్రగతి పథంలో సీకరి

- గ్రామాలకు అనుసంధానం రోడ్లు
- కోట్లాది రూపాయలతో తాగునీటి పథకాలు, పాఠశాలల్లో అభివృద్ధి పనులు
- ఆనందంలో గిరిజనులు



వెల్లపాలెంలో రచ్చబండ



గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల



రైతు భరోసా కేంద్రం



వెల్లపాలెం గ్రామంలో సీసీ రోడ్డు



ఆర్అండ్‌బీ రోడ్డు- కొరుపల్లి తారురోడ్డు

పెదబయలు: మండలంలోని సీకరి పంచాయతీ ప్రగతి పథంలో పరుగులు పెడుతోంది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతంపై నిర్లక్ష్యం కారణంగా పెదబయలు మండల కేంద్రానికి సమీపంలో ఉన్న సీకరి పంచాయతీ అభివృద్ధిలో మాత్రం దూరంగా ఉండేది. 2019లో జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ఇదే పంచాయతీ నుంచి చెట్టి పాల్గుణ అరకు ఎమ్మెల్యేగా గెలుపొందడంతో పంచాయతీ రూపురేఖలు ఒక్కసారిగా మారాయి. నాడు అభివృద్ధికి దూరంగా ఉన్న సీకరి పంచాయతీ ప్రగతి పథంలో పరుగులు పెడుతోంది. పంచాయతీలో 14 గ్రామాలు, 2600 మంది జనాభా ఉన్నారు. జగనన్న ప్రభుత్వం ఈ ప్రాంతవాసులకు సంక్షేమ పథకాలైన చేయూత, చేదోడు, అమ్మ ఒడి, రైతు భరోసా, వాహన మిత్ర, జగనన్న విద్యా దీవెన, ఇతర పథకాలు డీబీటీ ద్వారా రూ.8,65,45,450 కోట్లు నేరుగా 3,222 మంది లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసింది. అలాగే గ్రామాలకు తారురోడ్లు, సిసి రోడ్లు, గ్రామాల్లో జల్ జీవన్ మిషన్ ద్వారా తాగునీరు, అంగన్‌వాడీ నూతన భవనాల మంజూరుకు మరో రూ.8.86 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు జరిగాయి. రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్ ప్రారంభ దశలో ఉన్నాయి. గ్రామ సచివాలయ భవనం చివరిదశలో ఉంది. పంచాయతీలోని పురుగుడిపుట్టు జంక్షన్ నుంచి కొరుపల్లి వరకు తారురోడ్డు నిర్మాణం, సరియాపల్లి జంక్షన్ నుంచి అరమెర గ్రామం వరకు తారు రోడ్డు నిర్మాణం, సీకరి నుంచి చిట్టంరాయి వరకు మెటల్ రోడ్డు నిర్మాణం, వెల్లపాలెం, సరియాపల్లి,పన్నెడ గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం జరిగింది. ఇంకా కొన్ని పనులు ప్రగతిలో ఉంది.

సీకరి పంచాయతీలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధి

పథకం	లబ్ధిదారులు	జమ అయిన నగదు
అమ్మ ఒడి	262	రూ.1,44,30,000
జగనన్న విద్యా దీవెన	42	రూ.5,78,700
వైఎస్సార్ పెన్షన్లు	317	రూ.4,54,80,000
రైతు భరోసా	476	రూ.1,42,80,500
వైఎస్సార్ చేయూత	151	రూ.92,06,250
వాహన మిత్ర	8	రూ.1,90,000
వైఎస్సార్ బీమా	5	రూ.13,00,000

నాడు అధోగతి.. నేడు పురోగతి

పంచాయతీలోని పురుగుడిపుట్టు ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి కొరుపల్లి వరకు గతంలో మట్టి రోడ్డు ఉండేది. సరియాపల్లి సమీపంలో వర్షాకాలంలో గెడ్డ పొంగి ప్రవహిస్తే రావడానికి అవస్థలు పడేవారం. జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ప్రత్యేక చొరవతో తారురోడ్డుతో పాటు గెడ్డకు వంతెన నిర్మాణం జరిగింది. బురుగుపుట్టు జంక్షన్ నుంచి అరిమెర వరకు తారురోడ్డు నిర్మాణం, సీకరి నుంచి చిట్టంరాయి వరకు మెటర్ రోడ్డు, సీకరి నుంచి కూడాసింగి వరకు వరకు తారురోడ్డు మంజూరైంది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పంచాయతీ అధోగతిగా ఉంటే..నేడు జగనన్న పాలనలో పురోగతిలో పయనిస్తోంది. అన్ని గ్రామాలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించింది.

– వంతాల ఆనందరావు, సీకరి, ఎంపీటీసీ సభ్యుడు

ఇంతటి అభివృద్ధి ఎన్నడూ చూడలేదు

సీకరి పంచాయతీలో గత టీడీపీ పాలకులు అభివృద్ధిని విస్మరిస్తే నేడు జగనన్న పాలనలో ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలతో పాటుగా గ్రామాలకు పూర్తి స్థాయిలో సదుపాయాల కల్పన జరిగింది. వెల్లపాలెం, పన్నెడ, సరియాపల్లి గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం. వెల్లపాలెంలో రచ్చబండ నిర్మాణంతో పాటుగా ప్రతీ గ్రామానికి పైపులైన్‌ల ద్వారా తాగునీటి అందుతోంది. తాగునీటి పథకాలు నిర్మాణం జరిగింది. నాడు-నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలు మారాయి. పంచాయతీలో ఇంతటి అభివృద్ధి మునుపెన్నడూ చూడలేదు. జగనన్న పాలనలోనే పంచాయతీ ప్రగతి పథంలో పయనిస్తోంది.

– గుల్లేలు కృష్ణారావు, సర్పంచ్, సీకరి పంచాయతీ

శ్రీరామ నవమి ఉత్సవాలకు ఏర్పాట్లు



జీకే వీధిలో శ్రీరామనవమి ఉత్సవ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న గ్రామస్తులు

గూడెంకొత్తవీధి: ఈనెల 16 నుంచి 19వ తేదీ వరకూ గూడెంకొత్తవీధిలో శ్రీరామనవమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్టు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాలకు సంబంధించి ముద్రించిన పోస్టర్లను శనివారం మండల పీఏసీఎస్ అధ్యక్షుడు వంతల అరుణ్‌కుమార్ స్థానికులతో కలసి ఆవిష్కరించారు. శ్రీరామనవమి ఉత్సవాలను పురస్కరించుకుని నాలుగు రోజులపాటు గూడెంలో ప్రత్యేక సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

జి.మాడుగుల: మండలంలో నుర్మతి గ్రామంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాలు ఈ నెల 17 నుంచి 19వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్టు ఉత్సవ కమిటీ తెలిపింది. ఈ నెల 17న బుధవారం ఉదయం 11.08 గంటలకు రామాలయంలో పూజా కార్యక్రమం జరుగుతుందని, 19న సీతారాముల ఉత్సవ విగ్రహాల ఊరేగింపు కార్యక్రమం జరుగుతుందని కమిటీ పేర్కొంది. రాత్రిళ్లు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఉత్సవ కమిటీ తెలిపింది. వేడుకలను పురస్కరించుకొని మండల స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రథమ విజేతకు రూ.5000, ద్వితీయ బహుమతి రూ.2,500 నగదు బహుమతులు ఉంటాయని, ఆసక్తి గల టీమ్‌లు ప్రవేశ రుసుము రూ.500 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

19న నృసింహుని తిరు కల్యాణం

అనకాపల్లి: స్థానిక గవరపాలెం దిబ్బవీధి కొబ్బరి తోటలోని వరాహ లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో 19న స్వామి వారి తిరుకల్యాణ మహోత్సవం జరిపిస్తున్నట్టు ఆలయ నిర్వాహకులు రామచంద్రరావు శనివారం తెలిపారు. ఆ రోజు రాత్రి 7 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి పరిణయ వేడుక జరుగుతుందన్నారు. మే 10న చందన మహోత్సవం ఉంటుందని పేర్కొన్నారు.

సంక్షేమ సారథికి పట్టం కడదాం



మాదల గ్రామంలో ప్రచారం చేస్తున్న నాయకులు



రంగలోయలో ప్రచారం చేస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు ఆనందరావు, నేతలు



వంచులలో ప్రచారం చేస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్, నాయకులు



గుజిరిసంతలో ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు పద్మారావు, నాయకులు

అరకులోయ రూరల్: మండలంలోని మాదల పంచాయతీలోని మాదల, ముసరగుడ, బట్టివలస గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్ స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి సంక్షేమ సారథి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా పట్టం కడదామన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజ రాణి, అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగంను గెలిపించాలని కోరారు. వైస్ ఎంపీపీ రామన్న, మండల కన్వీనర్ సంపత్‌కుమార్, ఎంపీటీసీలు రాంచందర్, సత్రుగున్, నాయకులు గాసి, పూర్ణ, అర్జున్, గణేష్, సన్యాసి, గురుమూర్తి, గోపాల్, మంజు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే గిరిజనాభివృద్ధి

పెదబయలు: మండలంలోని పోయిపల్లి పంచాయతీ సాకిరేవు.మద్యవీధి,గల్లేలపుట్టు, రంగలోయ,బొక్కెడివీధి గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షుడు వంతాల ఆనందరావు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నవరత్నాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లి ముఖ్యమంత్రిని చేసుకొని గిరిజన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యలింగంను గెలిపించుకొని, సీఎం జగనన్నను మళ్లీ సీఎం చేద్దామని, సంక్షేమ పాలనను సాధిద్దామన్నారు. మండలంలోని శివారు గ్రామాలకు కూడా సువిశాలమైన రహదారులను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు జై జగన్ అంటూ నినాదాలు చేశారు. మండల పార్టీ ఉపాధ్యక్షుడు పాంగి సింహాచలం, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు బొండా అప్పలరాజు, మాజీ ఎంపీపీ కొరవంగి లీలావతి, సర్పంచ్ బొండా చిట్టి, ఎంపీటీసీ సభ్యుడు పోయిభ పూర్ణారావు, నాయకులు బుల్లిదొర, అప్పారావు, మండల కో-ఆపరేటివ్ అధ్యక్షుడు గంపరాయి వెంకయ్య, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ధనలక్ష్మీ, మాజీ సర్పంచ్ కొర్రా అనిత, నాయకులు కొండబాబు, కనకరాజు, భాస్కరరావు, లక్ష్మణరావు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి మళ్లీ పట్టం కట్టాలి

గూడెంకొత్తవీధి: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే అధికారంలోకి వచ్చేలా మీరంతా ఓట్లు వేయాలని మండల పార్టీ అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్ అన్నారు. శనివారం మండల పార్టీ నాయకులంతా వంచుల, సంకాడ పంచాయతీల్లోని శివారు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్యరాస విశ్వేశ్వరరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండల కన్వీనర్ పోతురాజు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

జగనన్న పాలనలో పల్లెల ప్రగతి

ముంచంగిపుట్టు: మండలంలో గల జర్జుల పంచాయతీ గుజిరిసంత గ్రామంలో శనివారం సాయంత్రం మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మళ్లీ వైఎస్సార్‌సీపీకే ఓటు వేసి జగనన్నను ముఖ్యమంత్రి చేసుకుందామని ప్రచారం చేశారు.ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు పద్మారావు మాట్లాడుతూ ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు గడప వద్దకే అందిస్తూ మంచి పాలనను చేస్తున్న జగనన్న మారోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు.ముఖ్యమంత్రి జగనన్న పాలనలో గిరిజన గ్రామాల సిత్థిగతులు మారాయన్నారు.

మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వెంగడ రమేష్, నాయకులు రాంప్రసాద్, దాసు, పులిరాజు, రాంప్రసాద్, నగేష్, జగన్నాథంపడాల్, జోగారావు, రాంబాబు, చంద్రశేఖర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో మెరిసిన గిరిరత్నాలు



సాయిప్రియ, శృతిభార్గవి, మోహనలక్ష్మి, మహాలక్ష్మి, భువనేశ్వరి, రమ్యశ్రీ

వై.రామవరం: మండలంలోని పి.యర్రగొండ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల ఆశ్రమ జూనియర్ కళాశాలలో ఈ ఏడాది ఇంటర్ పరీక్షల్లో గిరిజన విద్యార్థినులు ప్రతిభ కనపరిచారు. కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 67 శాతం, సెకండియర్‌లో 86 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ శ్రీపాద రామకృష్ణ తెలిపారు. కళాశాలలో ఎంపీసీకి చెందిన కె.హరిచందన సాయిప్రియ 470 మార్కులకు 456 మార్కులు సాధించి రాష్ట్ర గురుకుల కళాశాలలో అత్యధిక మార్కులతో, ద్వితీయ స్థానం సాధించినట్టు పేర్కొన్నారు. విష్ణుదుర్గాదేవి 406 మార్కులతో కాలేజీలో ద్వితీయస్థానం సాధించింది. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీకి చెందిన ఎస్.మహాలక్ష్మి 801 మార్కులు, బైపీసీకి చెందిన ఆర్.శృతిభార్గవి 954, ఎస్.మోహనలక్ష్మి 928, ఎస్.మహాలక్ష్మి 801, మార్కులు సాధించినట్టు తెలిపారు. ఆయా విద్యార్థులను అభినందనలు తెలియజేసారు.

టాపర్లగా రైతు బిడ్డలు

రాజవొమ్మంగి : ఇంటర్మీడియెట్ పరీక్షల్లో మండల టాపర్‌గా స్థానిక ఏపీ. గిరిజన సంక్షేమ బాలికల గురుకుల జూనియర్ కళాశాలకు చెందిన నానిశెట్టి భువనేశ్వరి నిలిచింది. ఏలేశ్వరం మండలం పరింతడక గ్రామానికి చెందిన విద్యార్థిని తండ్రి సత్తిబాబు ఒకౌలు రైతు. తమ ముగ్గురు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివిస్తున్నాడు. భువనేశ్వరి బైపీసీలో 890 మార్కులు సాధించి మండలటాపర్‌గా నిలచింది. ఈ సందర్భంగా భువనేశ్వరినీ ప్రిన్స్‌పాల్ సలోమి అభినందించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని హైస్కూల్ ప్లస్‌లో చదువుతున్న సుంకర రమ్యశ్రీ 718 మార్కులు సాధించింది. ఆమెకు హెచ్‌ఎం గోపాలకృష్ణ అభినందించారు. రమ్యశ్రీ తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా, తల్లి మంగామయ్య, చిన్నాన్న చంద్రుడు ఆమెను చదివిస్తున్నారు.

ఓటు హక్కును వినియోగించుకోండి



పోలమానుగొందిలో స్థానికులతో మాట్లాడుతున్న ఎస్‌ఐ సంతోష్‌కుమార్

వై.రామవరం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతీ ఒక్కరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎస్‌ఐ ఎం.సంతోష్ కుమార్ చెప్పారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ పరిధిలోని దారగడ్డ పంచాయతీ పోలమానుగొంది గ్రామంలో శనివారం స్థానికులకు అవగాహన సదస్సు నిర్వహించి, ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అవగాహన సదస్సు నిర్వహించామన్నారు. ఎవరి ప్రలోభాలకు తలొగ్గకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అలాగే ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి అందరూ సహకరించాలని కోరారు. అనంతరం ఆగ్రామ ప్రధాన రహదారిలోని అనుమానస్పద ప్రదేశాల్లో తనిఖీలు నిర్వహించారు. సీఆర్‌పీఎఫ్ డి42 బెటాలియన్ అసిస్టెంటు కమాండెంట్ ఎం.ఎల్. నాయుడు, అడిషనల్ ఎస్‌ఐ కె.రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణానికి పెళ్లిరాట

బుచ్చెయ్యపేట: సీతారామ కల్యాణ మహోత్సవాల్లో భాగంగా శనివారం పలు గ్రామాల్లో రామాలయాల వద్ద పెళ్లిరాట వేసి ఉత్సవాలు ప్రారంభించారు. ఈ నెల 17న శ్రీరామనవమి వేడుకలు సందర్భంగా బుచ్చెయ్యపేట, వడ్డాది మేజర్ పంచాయతీ, రాజాం, గున్నెంపూడి, దిబ్బిడి, పెదమదీన, విజయ రామరాజుపేట తదితర గ్రామాల్లో ఆలయాలకు రంగులు వేసి ముస్తాబు చేస్తున్నారు. కల్యాణ రాట వేసి ఉత్సవాల పనులు ప్రారంభించారు. బుధవారం సీతారాముని కల్యాణాన్ని ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

చీడికాడ: శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఉదయం కల్యాణ రాట కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ నెల 17న సీతారాముల కల్యాణ మహోత్సవాలకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

వారపు సంతలో ట్రాఫిక్ చింత



వారపు సంత వద్ద ట్రాఫిక్‌లో చిక్కుకున్న అంబులెన్స్

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో జరిగే వారపు సంతలో నిత్యం ట్రాఫిక్‌తో సమస్య నెలకొంటుంది. జోలాపుట్టు, పెదబయలు, సుజనకోట మార్గాల వైపు రోడ్డుకు ఇరువైపులా ఆటోలు, జీపులు, ద్విచక్ర వాహనాలు ఇష్టానుసారంగా నిలుపుదల చేయడంతో గంటల కొలది వాహన రాకపోకలు నిలిచిపోతున్నాయి. శనివారం పేషెంట్లతో వచ్చిన అంబులెన్స్ సుమారు గంటపాటు ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయింది. జోలాపుట్టు మార్గంలో వాహనాలు ఎక్కడ పడితే అక్కడ నిలిపివేయడంతో అంబులెన్స్ వెళ్లే మార్గం లేక నిలిచిపోయింది. ఈ పరిస్థితి చూసిన స్థానికులు కష్టపడి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. దీంతో అంబులెన్స్ గంట తరువాత సీహెచ్‌సీకి వెళ్లి పేషెంట్‌ను ఆస్పత్రిలో చేర్పించగలిగారు. ప్రతి శనివారం వారపు సంత రోజు ట్రాఫిక్ అవస్థలు తప్పడం లేదని పోలీసులు స్పందించి ఇష్టానుసారంగా వాహనాలను నిలపుదల చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

దోమల నివారణకు చర్యలు



జడ్డంగిలో దోమల మందు స్ప్రేయింగ్

రాజవొమ్మంగి: మండలవ్యాప్తంగా మలేరియా పీడిత గ్రామాల్లో చేపట్టనున్న మలేరియా దోమల నివారణ మందు పిచికారీ పనులపై సంబంధిత అధికారులు శనివారం సిబ్బందికి అవగాహన కల్పించారు. మండలంలోని లాగరాయి, జడ్డంగి, రాజవొమ్మంగి పీహెచ్‌సీల పరిధిలో పనిచేస్తున్న హెల్త్ అసిస్టెంట్లు, ల్యాబ్ టెన్నిషియన్స్ హాజరయ్యారు. ఇప్పటి వరకు జరిగిన మలేరియా రక్త పరీక్షలకు సంబంధించి రక్తపూతలు, గృహ సందర్శన వంటి అంశాలపై చర్చించారు. వైద్యాధికారి నాగార్జున, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ చీడిపల్లి ప్రసాద్, ఎంటీఎస్ సోమరాజు, హెల్త్ అసిస్టెంట్లు లక్ష్మయ్య, శామ్యూల్, నానిబాబు, రాజుబాబు, పెద్దిరాజు, రామిరెడ్డి, తమ్మారావు తదితరులు హాజరయ్యారు. జడ్డంగి పీహెచ్‌సీ పరిధిలోని ఓకుర్తి, దుర్గనగర్, మారేడుబాక, జి.శరభవరం, బోర్నగూడెం గ్రామాల్లో సోమవారం స్ప్రేయింగ్ జరుగుతుందని అధికారులు ప్రకటించారు. ప్రజలు సహకరించాలని కోరారు.